క్లుప్తంగా

అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



మార్చురీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, అధికారులు, తదితరులు

అశ్వారావుపేట: మండలంలో సుమారు రూ.2.69 కోట్ల వ్యయంతో పూర్తయిన పలు పథకాలను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శనివారం ప్రారంభించారు. మండలంలోని జమ్మిగూడెం, మద్దికొండ, కొత్తనారంవారి గూడెం, మొద్దులగూడెం, నారంవారిగూడెం, అశ్వారావుపేట, వేదాంతపురం, బిల్లుడుగూడెం, దబ్బతోగుకాలనీ, వినాయకపురంకాలనీ, వినాయకపురం, నారాయణపురం, గుంటిమడుగు గ్రామాల్లో పూర్తయిన సీసీ రహదారులు, డ్రైనేజీలు, మంచినీటి పథకాల ప్రారంభించారు. అశ్వారావుపేట సీహెచ్‌సీలో మార్చురీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ ప్రవీణ్, పీఆర్ డీఈఈ శ్రీధర్, ఏఈఈ అక్షిత, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేశ్‌బాబు, తుమ్మ రాంబాబు, మొగళ్లపు చెన్నకేశవరావు, నార్లపాటి రాములు, మేకా అమర్‌నాథ్, పాల్గొన్నారు.

విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

భద్రాచలంటౌన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు క్యాంపు కార్యాలయంలో దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ.. పట్టణ నడిబొడ్డులో ఉన్న అంబేడ్కర్ విగ్రహం 40 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిందని, ప్రస్తుతం ఆ విగ్రహం శిథిలావస్థకు చేరి ఎప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితిలో ఉందని ఎమ్మెల్యేకి వివరించారు. ప్రభుత్వ నిధులతోనే అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని వారు కోరగా ఆయన సానుకూలంగా స్పందించి విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్, సీనియర్ అడ్వకేట్ పడిసిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు

అన్నపురెడ్డిపల్లి (చండ్రుగొండ): అన్నపురెడ్డిపల్లిలో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణాన్ని శనివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పండితుల వేదమంత్రోచ్చారణ నడుమ స్వామి వారి క్రతువు జరిపించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని ఆలయ ఇన్‌చార్జ్ మేనేజర్ పీవీ రమణ పర్యవేక్షించారు.

తహసీల్దార్లకు అవగాహన



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

అశ్వారావుపేట: నియోజకవర్గంలోని 5 మండలాల తహసీల్దార్లకు పోలింగ్ బూత్‌ల రేషనలైజేషన్‌పై అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అవగాహన కల్పించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి, అదనపు కలెక్టర్(రెవెన్యూ) అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. 1200 ఓట్లకు మించి ఉన్న పోలింగ్ బూత్‌లను గుర్తించి రేషనలైజేషన్‌లో భాగంగా సర్దుబాటు చేయడం లేదా అవసరం ఉన్న చోట కొత్త పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. జూలై 2 తర్వాత బీఎల్ఓలకు కూడా శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సమావేశంలో సీహెచ్‌వీ రామకృష్ణ, గన్యానాయక్, పుల్లారావు, బి.సంధ్యారాణి, ఎస్డీ హుస్సేన్ పాల్గొన్నారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బూర్గంపాడు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1988– 1990 మధ్య ఇంటర్మీడియట్ చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు నలజాల వెంకటరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

యోగాతో మానసిక ప్రశాంతత

యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని పలువురు పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాల్లో యోగా ప్రాముఖ్యతను వివరించారు. శారీరకంగా దృఢంగా ఉండడానికే కాకుండా.. మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు యోగా తోడ్పడుతుందని తెలిపారు.

-సాక్షినెట్‌వర్క్



భద్రాచలంఅర్బన్: కోర్టులో యోగా ఆసనాలు వేస్తున్న జడ్జి శివనాయక్, న్యాయవాదులు



అశ్వారావుపేట: వ్యవసాయ కళాశాలలో..



ములకలపల్లి: తిమ్మంపేట పాఠశాలలో..



చండ్రుగొండ: కస్తూర్బా పాఠశాలలో..



భద్రాచలంటౌన్: ధ్యానం చేస్తున్న ఎంపీడీఓ



మణుగూరురూరల్: ఆసనం వేస్తున్న సూరిరెడ్డి



దమ్మపేట: నాగుపల్లి జెడ్పీ హెచ్ఎస్‌లో..



భద్రాచలంఅర్బన్: భద్రాచలం సబ్ జైల్‌లో..



పినపాక: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..



చర్ల: యోగా చేస్తున్న స్థానికులు



మణుగూరురూరల్: యోగా చేస్తున్న సింగరేణి ఉద్యోగులు

కారుణ్య నియామకపత్రాల అందజేత

మణుగూరురూరల్: మెడికల్ ఇన్‌వాలిడేట్ అయిన 11 మంది ఉద్యోగుల పిల్లలకు ఏరియా జీఎం కార్యాలయంలో కారుణ్య నియామకపత్రాలను శనివారం జీఎం రామచందర్ అందజేశారు. సింగరేణిలో ఉద్యోగం లభించడం అదృష్టమని, నిబద్ధతతో, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని జీఎం సూచించారు. కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) ఎస్.రమేశ్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వి.కృష్ణంరాజు, మధన్‌నాయక్, సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని శివ ముత్యాలమ్మ తల్లి ఆలయ ఆవరణలో గౌరవ సలహాదారులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉంగరాల వెంకట్రావు, గౌరవ అధ్యక్షుడిగా హరిచంద్రనాయక్‌తో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకట్రావ్ మాట్లాడుతూ.. వందేళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయ అభివృద్ధితో పాటు భవిష్యత్‌లో ఆలయ నిర్మాణానికి కమిటీ సభ్యులు, భక్తుల సహకారంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నానుపల్లి సత్యం, రామలింగేశ్వరరావు, బోళ్ల వెంకట్రావు, రవికుమార్, బందారు శరత్‌బాబు, పసుపులేటి సత్యనారాయణ, పసుపులేటి వెంకట్, సత్యనారాయణ, ప్రభాకర్, రమణారెడ్డి, ఎడ్లపల్లి రామారావు, శ్రీకాంత్‌రెడ్డి, తోట శ్రీనివాస్, మారెడ్డి శివాజీ, నిర్మలనంద, ప్రమోద్‌కుమార్, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

విరాళం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని సీతారామనగర్ కాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణానికి శనివారం ఓ భక్తుడు విరాళం అందజేశాడు. పట్టణానికి చెందిన బత్తుల రాము – దేవి దంపతులు రూ.50,116 ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

సంఘ విద్రోహులకు సహకరించొద్దు..



మణుగూరురూరల్: మాట్లాడుతున్న సీఐ నాగబాబు

మణుగూరురూరల్: సంఘ విద్రోహ శక్తులకు, మావోయిస్టులకు సహకరించొద్దని మణుగూరు సీఐ పాటి నాగబాబు సూచించారు. శనివారం ఎస్ఐ రంజిత్, సిబ్బందితో కలిసి మండల పరిధిలోని బుగ్గ గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామస్తులతో సమావేశమై పలు సూచనలు ఇచ్చారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సంఘ విద్రోహ శక్తులకు సహకరించినా, మావోయిస్టులకు ఆశ్రయం కల్పించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన పోలీసులు

అశ్వాపురం: పోలీసులకు సహకరించండి.. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కండి.. మావోయిస్టులు వద్దు.. ఆదివాసీల అభివృద్ధే ముద్దు.. అని మండల కేంద్రంలో అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు శనివారం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మండలంలో మావోయిస్టులు సంచరించే అవకాశం ఉందని సాయుధ దళాలు, అనుమానితులు, అపరిచితులు ఆదివాసీ గుంపుల్లో సంచరిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని, మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ఫ్లెక్సీలో వివరించారు.

డైరీ రాయడం మంచి అలవాటు

దమ్మపేట: విద్యార్థి దశ నుంచే ప్రతీ రోజు డైరీ రాయడం మంచి అలవాటు అని నాగుపల్లి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బజ్జూరి సరళ అన్నారు. శనివారం పాఠశాలలో హెచ్ఎం తన సొంత ఖర్చులతో 200 మంది విద్యార్థులకు డైరీలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎంను ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే వ్యక్తిగత ఆలోచనలు, అనుభవాలు, భావోద్వేగాలను నమోదు చేయవచ్చని, డైరీ రాయడం వల్ల వ్యక్తిగత వృద్ధి, మానసిక ఆరోగ్యం, జ్ఞాపక శక్తి మెరుగుపడతాయని వివరించారు.

కాంగ్రెస్ నాయకుడి మృతికి సంతాపం



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు

అశ్వాపురం: మండలంలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సురకంటి వెంకటరమణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన అంతిమయాత్రలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని నివాళులర్పించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రమణారెడ్డి కుమారుడితో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. ఓరుగంటి భిక్షమయ్య, ఓరుగంటి రమేశ్ నివాళులర్పించారు.

జయశంకర్ సేవలు మరువలేనివి..



ములకలపల్లి: నివాళులర్పిస్తున్న నాయకులు



అశ్వారావుపేట: నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



భద్రాచలంటౌన్: జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీఎన్జీవోస్ నాయకులు



మణుగూరురూరల్: నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, సిద్ధాంతకర్తగా పేరుగడించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సేవలు మరువలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం జయశంకర్ వర్ధంతి సందర్భంగా పలుచోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన కృషిని వివరించారు.

ములకలపల్లి: మండలం కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్కే నబీసాహెబ్, నునావత్ రమేశ్, దొంతుల సత్యం, సున్నం రామకృష్ణ, జర్పుల రవి, కొయ్యల పెద్దపుల్లయ్య, బీబినేని వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జల్లిపల్లి శ్రీరామమూర్తి, సత్యవరపు సంపూర్ణ, చిప్పనపల్లి బజారయ్య, మందపాటి రాజమోహనరెడ్డి, జుజ్జూరపు శ్రీరామమూర్తి, మోటూరి మోహన్, సోమాని రాజారమేశ్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: నీటిపారుదల శాఖ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గగ్గూరి బాలకృష్ణ, సాధిక్ బాషా, మల్లికార్జున ప్రసాద్, మధుసూదన్, వెంకటేశ్, గాంధీ, లింగమూర్తి, బాలకృష్ణ, వెంకటనర్సయ్య, శ్రీదేవి, విజయకుమారి, శాంత, గంగరాజు, చంద్రలేఖ, నిఖిత, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, వేర్పుల సురేశ్, ఆక్కి నర్సింహారావు, వెంకటయ్య, శ్రీను, రవిప్రసాద్, సృజన్, సంజీవరావు, రామకోటి, రంజిత్, వీరన్నబాబు, బాబూరావు, అప్పయ్య, ఏడుకొండలు, శంకర్, శ్రీనివాస్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

‘ప్రైవేట్ స్కూళ్ల దోపిడీని అరికట్టాలి’



మాట్లాడుతున్న బీసీ సంఘం జేఏసీ నాయకులు

మణుగూరురూరల్: ఫీజులు, పుస్తకాల పేరుతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల దోపిడీని అరికట్టాలని బీసీ సంక్షేమ సంఘం జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు బడి ఫీజులతో పాటు పుస్తకాలు, ఇతర సామగ్రి, యూనిఫామ్‌లకు సంబంధించి పలు దుకాణాలతో పొత్తులు పెట్టుకుని తల్లిదండ్రులకు అధిక ధరలకు విక్రయిస్తూ మోయలేని భారాన్ని మోపుతున్నాయన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం కానీ, ప్రజాప్రతినిధులు కానీ, అధికారులు కానీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం సరికాదన్నారు. ఫీజులు, పుస్తకాల పేరుతో దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలు, దుకాణాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో అన్ని సంఘాలను కలుపుకుని పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జేఏసీ నాయకులు వీరంకి వెంకట్రావుగౌడ్, నాగారపు సతీశ్‌కుమార్, పెనుగొండ సాంబశివరావు, పొదిల వీరబాబు, పెనుగొండ రవికుమార్, దామెర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వైద్యశిబిరాలు

చండ్రుగొండ: మండలంలోని అయన్నపాలెం గ్రామంలో స్థానిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ఫీవర్ సర్వే చేశారు. టైఫాయిడ్, డెంగీ, మలేరియా జ్వరాలపై ప్రజలకు డాక్టర్ కనకం తనూజ అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకట్‌ప్రకాష్, యూనిట్ ఆఫీసర్ కుమారస్వామి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రాజాపురంలో..

అన్నపురెడ్డిపల్లి మండలంలోని రాజాపురం గ్రామంలో ఎర్రగుంట ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం రోగులను పరీక్షించి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎస్ ప్రకాష్‌రావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పైదిగూడెంలో..

దుమ్ముగూడెం: మండలంలోని పైదిగూడెంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. పర్ణశాల ప్రభుత్వ వైద్యశాల పరిధిలోని గౌరారం సబ్‌సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో వైద్యాధికారిణి రేణుకారెడ్డి.. 39 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న ముగ్గురి నుంచి రక్త నమూనాలు సేకరించారు.

‘పోడు భూముల జోలికి రావొద్దు’



ఆదివాసీలతో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

బూర్గంపాడు: వలస ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూముల జోలికి ఫారెస్ట్ అధికారులు రావొద్దని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఇరవెండి ఫారెస్ట్ బీట్‌లోని కొసగుంపు వలస ఆదివాసీ మహిళలపై ఫారెస్ట్ అధికారులు దాడులు చేయటం సరికాదన్నారు. శనివారం బాధిత మహిళలను కలిసి వారితో మాట్లాడారు. బతుకుదెరువు కోసం వచ్చిన వలస ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారులు అక్రమ కేసులు పెట్టడం హేయమని, వారికి ఓటు హక్కు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఇతర ప్రభుత్వ పథకాలను అందిస్తున్న అధికారులు పోడు సాగు విషయంలో ఎందుకు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పెంపొందించేలా..

- వన మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి
- నర్సరీల్లో సిద్ధంగా ఉన్న మొక్కలు



మణుగూరుటౌన్: స్థలం సిద్ధం చేస్తున్న దృశ్యం



చర్ల: నర్సరీలో సిద్ధంగా ఉన్న మొక్కలు

మణుగూరుటౌన్/చర్ల: ఏటా వానాకాలంలో సింగరేణి ఆధ్వర్యంలో వన మహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఏడాది కూడా సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో 74 హెక్టార్లలో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇక చర్ల మండలంలోని 26 గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో జనవరి మొదటి వారం నుంచే వన మహోత్సవాల్లో నాటేందుకు గానూ మొక్కలను పెంచారు. సుమారు 3.18 లక్షల మొక్కలను సిద్ధం చేయగా మండలంలో ఉన్న 70కి పైగా రెవెన్యూ గ్రామాల్లో వివిధ రకాల పండ్ల మొక్కలతో పాటు నీడ నిచ్చే మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ప్రతీ గ్రామంలో సుమారు 12 వేల నుంచి 13 వేల మొక్కలను నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సింగరేణి మణుగూరు ఏరియాలో 2024 వరకు 1389.44 హెక్టార్లలో 35,27,322 మొక్కలు నాటింది. మియావాకీ, ఓబీ డంపింగ్ యార్డ్, ఖాళీ ప్రదేశాలు, సమీప ప్రాంతాల ప్రజల అవసరం మేరకు మొక్కలు పంచింది. మొత్తం 40 రకాల నారేప, వెదురు, రావి, బట్టగనం, ఏగిస, ఉసిరి, నేరేడు, ఏడాకులపాల, చిందుగ, సీతాఫలం, తాని, ఇండియన్ తులిప్, ఆకాశమల్లె, చింత, రేల, సీమచింత, తప్సి, టేకు, సిసు, సీమతంగేడు, బందారి, పుత్రంజీవ, బూరుగ, కరక, వంటి మొక్కలు నాటనున్నారు.

ముందు వరుసలో సింగరేణి



ఏటా వానాకాలంలో మొక్కలు నాటి సంరక్షించడంతో పాటు సమీప ప్రజలను అవసరమైన మొక్కలు నాటేలా ప్రోత్సహించడంలో సింగరేణి ముందు వరుసలో ఉంది. ఈ ఏడాది మొక్కలు నాటేందుకు ఖాళీ స్థలాలను గుర్తించారు. వన మహోత్సవంలో 1,81,350 మొ క్కలు నాటేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

–దుర్గం రాంచందర్, జీఎం, మణుగూరు ఏరియా

అన్ని ఏర్పాట్లు చేశాం..



వనమహోత్సవంలో భాగంగా చర్ల మండలంలోని 26 గ్రామాల్లో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రస్తుతం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాలయాలు, వైద్యశాలల్లో మొక్కలు నాటడంతో పాటు, ప్రతీ ఇంటికి మొక్కలను అందజేస్తాం. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నాం.

–ఈదయ్య, ఎంపీడీఓ, చర్ల

3.18 లక్షల మొక్కలు సిద్ధం



మండలంలోని 26 గ్రామాల్లో 26 నర్సరీలను ఏర్పాటు చేశాం . వాటి ద్వారా 3.18 లక్షల మొక్కలను పెంచాం. పూలు, పండ్ల మొక్కలతో పాటు నీడ నిచ్చే అన్ని రకాల మొక్కలను నర్సరీల్లో పెంచాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం.

–సాంబశివరావు, ఏపీఎం, ఎస్ఆర్ఈజీఎస్, చర్ల